
# అసలు-నకిలీ

## కే. సుజనబాబు



పెళ్ళిళ్ళ సీజనేమో సేట్ చందూలాల్ అగర్వాల్ నగల దుకాణం నిండుగా వుంది. ఆడ, మగా బృందాలు బృందాలుగా జేరి ఎవరికి కావలసిన వెండి బంగారు వస్తువుల్ని వారు బేరం చేస్తున్నారు.

ఎంతో అనుభవం, వ్యాపారదక్షతా కలిగిన చందూలాల్ అందరికీ కూల్ డ్రింక్స్ సప్లయి చేస్తూ కస్టమర్స్‌ని ఐస్ చేస్తున్నాడు. అతడి కుమారులిద్దరూ, మరో ముగ్గురు సేల్స్‌గరల్స్ కస్టమర్స్‌కి కావలసిన నగలు చూపుతూ వాటి తూకం వివరాలూ, ధరలూ, విసుగూ విరామం లేకుండా చెబుతున్నారు.

మిట్టమధ్యాహ్నం ఎండ నిప్పులు చెరుగుతోంది. సీలింగ్ ఫ్యాన్ క్రింద కూర్చున్నా గానీ, రసగుల్లాలు మరీ మరీ తినటం వల్లనేమో చందూలాల్ మధ్య మధ్యలో జరీ ఉత్తరీయంతో చెమట తుడుచుకుంటున్నాడు.

ఈ బేరాలు ఇలాగే చల్లగా సాగితే, వచ్చే వేసవికి తన జ్యుయలరీ షాపుని ఎయిర్ కండిషన్డ్ చేయిద్దామని అనుకుంటున్నాడు చందూలాల్.

గేట్లో గూర్ఖా చేతిలో తుపాకీ, భుజానికి తగిలించుకున్న తూటాల బెల్ట్‌తో లోపలి జనాన్ని, బయటి జనాన్ని వేయి కళ్ళతో కనిపెట్టి చూస్తున్నాడు.

అంతలోనే మబ్బు విడిచిన సూర్యుడు ప్రత్యక్షమయినట్టుంది, చందూలాల్ దుకాణం ముందు వెయ్యి వోల్టుల మెరుపు మెరిసింది.

రాజహంసలా వయ్యారంగా వచ్చి ఆగింది అందమైన ఇంపాలా కారు. డ్రైవర్ కారు దిగి డోర్ తెరిచి పట్టుకున్నాడు. దేవకన్య లాంటి యువతి దిగింది. అప్పుడే అప్సరసల లోకం నుంచి దిగిందా అన్నట్టు కాంతులీనుతూ ఎంతో ఆకర్షణీయంగా, వర్ణించలేని సోయగాలతో అందర్నీ ఆకట్టుకునేలా వుంది ఆమె అందం. ఆ ఆకర్షణకు ఆడా, మగా తేడా లేదు.

ఆమె వెనుకే మరో పురుషుడు దిగాడు. ఖరీదైన సూట్, రిమ్‌లెస్ ఫారిన్ గ్లాసెస్, ఏ రాజపుత్ర వంశానికో చెందినవాడిలా వున్నాడు అతడు. వాళ్ళిద్దర్నీ ప్రక్కప్రక్కనే నిలబెట్టి చూస్తే అచ్చం రతీ మన్మథుల్లాగే వున్నారు.

మేడ్ ఫర్ ఈచ్ అదర్ లాగ.

వారిద్దరీ వెనుకా, డ్రైవర్, బ్రీఫ్‌కేసు మోసు కుంటూ లోపలకు వచ్చాడు.

ఆ జంటను చూస్తూనే చందూలాల్ ఒక్క క్షణం తనను తాను మరచిపోయాడు. షాపు లోని ఆడా, మగా అందరి చూపులూ ఆ జంట మీదే వున్నాయి. షాపులోని అతి విలు వైన మేలిమి బంగారు నగలకన్నా ఎక్కువగా మెరిసిపోతున్నారు ఆ జంట.

సేట్ అంతలోనే తేరుకుని "రామ్! రామ్! ఆయియే సాబ్! ఆయియే సాబ్!" అంటూ లోపలకు ఆహ్వానించాడు. తనకెదురుగుండా వున్న మెత్తటి ఆసనాల్ని చూపించాడు. గుమా స్తాను పిలిచి బాదంపాలు తెప్పించాడు.

"ఇక చెప్పండి సాబ్! తమేకం కావాలో! నా దుకాణంలో అన్నీ నెంబర వన్ సరుకే! పదేళ్ల తర్వాత తకరారు వచ్చినా మాదీ పూచీ సాబ్!"

ఆమె కిల కిల నవ్వింది.

"అదేమిటి మేమ్‌సాబ్! అలాగ నవ్వు తార్! నేను సచ్చీ బాత్ చెప్పినాను" అన్నాడు చందూలాల్.

"నకిలీ సరుకు అమ్మే దుకాణదారుడు కూడా ఈ మాటలే చెబుతాడులే! అందుకే నవ్వాను" అన్నది ఆమె.

"ఊరుకో శిరీషా! సేట్‌బాధ పడతాడు! అయినా సేట్‌జీ! ఇండియాలో ప్రతి పెద్ద సిటీలోనూ ఎవరి నగల దుకాణం మంచిదో మాకు తెలుసు! అందుకే నీ దుకాణానికి వచ్చాం!"

"మా బాగా చెప్పినారు సార్! నా మన సుకు పసంద్ అయిన మాట అన్నారు సాబ్! ఇంతకీ తమకేం చూపించమంటారో చెప్పండి సాబ్"

"నా భార్యకు వజ్రాల నెక్లెసులు రెండు కావాలి రెండు రంగుల్లో. త్వరలో మా మ్యారేజ్‌డే రాబోతోంది. అందుకు నేను కానుకలు ఇవ్వాలి గదా!"

సేట్ మనసు ఎగిరి పడింది. రెండు వజ్రాల నక్లెసులు! ఎంత లేదన్నా సగానికి సగం లాభం రాబట్టవచ్చు! వీళ్లు చూస్తుంటే ఆగర్భ శ్రీమంతుల్లా వున్నారనుకున్నాడు.

"అలాగే మా వారికి రెండు డైమండ్ రింగ్‌లు కావాలి. ధర ఎంతైనా సరే! క్వాలిటీ మంచిది కావాలి! ఆకర్షణీయంగా వుండాలి" శిరీష మాటలు మల్లె వాసనల్లా ఆకట్టుకుంటున్నయ్.

"అలాగే మేమ్‌సాబ్" అంటూ కొడుకుల్ని పురమాయించాడు చందూలాల్.

పావుగంటలో సెలక్షన్ అయిపోయింది. రెండు డైమండ్ నెక్లెసులూ, రెండు వజ్రాల ఉంగరాలూ తీసుకున్నారు ఆ జంట.

బిల్లు రెండు లక్షల యాభై అయిదు వేల యింది.


"అన్నట్టు సేట్‌జీ! జయపూర్‌లోని ప్రసిద్ధ నగర వ్యాపారి ఉత్తమ్‌లాల్ ప్యారేలాల్ నీకే మైనా బంధువా?" అతడు అడిగాడు.

"అవును సాబ్! ఆయన నాకు వేలు విడి చిన మేనమామ అవుతాడు సాబ్! తమకు తెలుసా?" సేట్ వినయంగా అడిగాడు.

"తెలుసా ఏమిటి? నాకు చాలా దోస్త్! మేం మ్యారేజిడే సెలబ్రేషన్‌కి జయపూర్‌లోని లేక్ ప్యాలెస్ హోటల్‌లోనే దిగుతాం ప్రతి ఏటా! ఎప్పుడైనా జయపూర్ వెడితే ఆయనకు చెప్పు రాజ్‌కుమార్ రంజిత్‌సింగ్ వచ్చాడని!" గర్వంగా చూశాడు ఆ వ్యక్తి.

"చాలా సంతోషం సాబ్! తమరి బిల్లు రెండు లక్షల యాభై అయిదు వేలు అయింది సాబ్! మీరు మాకు ఎంతో పసందయిన కస్ట మర్ అవటం వల్ల అయిదువేలు డిస్కౌంట్ ఇస్తున్నాను" అన్నాడు సేట్ వినయంగా.

రాజ్‌కుమార్ రంజిత్‌సింగ్ వెనుదిరిగి




చూశాడు. "రాంసింగ్" అని పిలిచాడు.

"జీ హుజూర్! ఇక్కడే హాజర్ రాజా సాబ్!" అంటూ డ్రైవరు రాంసింగ్ బ్రీఫ్‌కేస్‌ని తెరిచి అందించాడు. కళ్ళు జిగేల్‌మన్నాయి అందరికీ. దాన్నిండా అన్నీ వంద రూపాయిల కట్టలే! అన్నీ కొత్తవి. చుట్టూ సన్నని రేపర్ కూడ చెక్కు చెదరలేదు. ఇరవయ్ అయిదు కట్టలు తీసి టేబుల్ మీద పడేశాడు రంజిత్ సింగ్.

అవి దొంగనోట్లేమో అన్న అనుమానం రాక పోలేదు సేట్‌కి. భూతద్దాల కళ్ళజోడు పెట్టు కుని ప్రతి కట్టను పరీక్షించాడు లెక్కపెడు తున్నట్టుగా. ఆ కళ్ళజోడు నిజానికి మనక జోడు కాదు. దొంగ నోట్లలోని రంగుల్ని తేడాల్ని పసిగట్టేందుకు స్పెషల్‌గా తెప్పించిన కళ్ళజోడు అది.

"ఇది పరకంతా వెయ్యిరూపాయిల నోట్లే వాడేవాళ్ళం. వాటిని రద్దుచేశాక ఈ వంద రూపాయిల కట్టల్ని గాడిద బరువులా మోయ లేక చస్తున్నాం అనుకో సేట్!"

"నిజమే సాబ్! తమరు ఆగర్భ శ్రీమం తులాయె మరి!" నెక్లెసులూ, ఉంగరాలు షోకేసుల్లో వుంచుతూ అన్నాడు సేట్.

టేబుల్ మీద నోట్ల కట్టలను మరోసారి లెక్కబెట్టుకుంటున్నాడు సేట్.

వాకిట్లో పోలీస్ జీప్ ఆగింది. మీసాలు మెలి దిప్పుకుంటూ ఇన్‌స్పెక్టర్ లోపలకు వచ్చాడు. అతడి వెనుకే తుపాకుల బార్ చేసిన పోలీ సులు గేటు కడ్డంగా నిలబడ్డారు.



# కథకు గౌరవం తెచ్చిన కాళీపట్నం రామారావు

కాళీపట్నం రామారావుగారిని **కా.రా.** అని పొట్టిగానూ, కథల మేష్టారు అని గట్టిగానూ సంకేతిస్తుంటారు. కా. రా. తెలుగు కథకు గౌరవాన్ని తెచ్చినవారే కాదు, తెలుగు కథకొకింత గర్వాన్ని ఇచ్చినవారు కూడా. కథకు ఆ గౌరవమూ, గర్వమూ తేవడానికి ఆయన 'యజ్ఞం' చేశారు. పాతికకు మించని కథలు రాసి, 'కథల మేష్టారు' అనిపించుకోడానికి కా.రా. గారికే చెలింది.

ఓసారి ఓ కథా రచయితను, "అన్నిటికంటే కష్టమైన పనేది?" అనడిగితే "కథ రాయడం" అన్నాడట ఆయన. "తేలికైన పనేది?" అని, ఇంకో ప్రశ్న వేస్తే, "కథ రాయడమే" అన్నాడట ఆ కథారచయిత. తెలుగు కథకుల్లో ఈ రెండు రకాల వారూ వున్నారు. ఇందులో మొదటిరకం కథకుడు కాళీపట్నం రామారావుగారు. నిజానికి 'యజ్ఞం' అని ఆయన ఒక కథ రాశారుకానీ, ప్రతి కథారచనా ఆయనకు యజ్ఞ నిర్వహణతో సమాన శ్రమే. అయితే, ఈ 'యజ్ఞం' వేరు, యజ్ఞ ఫలం వేరు.

అవార్డులనేవి కొందరికి రావలసిన దశ కంటే ముందే వస్తాయి. మరి కొందరికి ఆ దశ దాటేసిన తర్వాత, ఆలస్యంగా వస్తాయి. ఇందులో రెండో రకం కా.రా. 'యజ్ఞం' మరితొమ్మిది కథలకు, కేంద్ర సాహిత్య అకాడమి వారిచ్చిన పురస్కారాన్ని తిరస్కరించనీ, అందుకుంటానని అన్నారు కా. రా. సంతోషం. అయితే తను అవార్డు అందుకోవడంకన్నా మళ్ళీ కథలు రాస్తేనే మరింత సంతోషించేవాళ్ళుంటారన్న సంగతి ఆయన మరచిపోరాదు.

"అయిమే ఇన్‌స్పెక్టర్ సాబ్! ఏదైనా కంప్లయింట్ వచ్చిందా? లేక ఎవరైనా బడాచోర్ మా దుకాణంలో దూరాడా?" కంగారుగా అడిగాడు సేట్.

ఇన్‌స్పెక్టర్ చూపులు రంజిత్‌సింగ్, శిరీషల మీదనే నిల్చినయ్.

ఇది చూసి మరింత కంగారుతో సేట్ బల్ల మీద నోట్లకట్టలను లోపల సర్దుకోబోయాడు.

కాని ఇన్‌స్పెక్టర్ సేట్‌ని వారించాడు.

"ఆగండి! సేట్‌జీ! నేను చెప్పిన నెంబర్లు గల నోట్ల కట్టలు వాటిలో వున్నాయో లేదో చెప్పండి" అంటూ తన జేబులోంచి డైరీ తీసి కొన్ని నెంబర్లు చదివాడు.

సరిగా వాటికి సరిపోయాయి నోట్ల కట్టల మీది నెంబర్లు. సేట్ కంగారుకి అంతే లేదు.

"ఇప్పటికయినా బోధపడిందా సేట్! ఇతగాడు అంతర్రాష్ట్ర బ్యాంకు దోపిడీల గజదొంగ. ఈ నోట్లు ఎక్కడివనుకున్నావ్? ఢిల్లీ బ్రాంచ్ పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో క్రిందటి నెలలో దొంగతనం జరిగింది. ఈ నోట్లు ఆ బ్యాంక్ నుంచి దొంగిలించబడినవే!" అంటూ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌సింగ్‌వైపు తిరిగాడు.

ఆ దుకాణంలోని అందరూ "ఔరా! ఎంతో పెద్దమనిషిలా కనిపించే ఈ వ్యక్తులు బ్యాంకు దోపిడీ దొంగలా! నిజంగా ఈ రోజుల్లో దొంగెవరో, దొర ఎవరో తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడింది" అని విస్తుపోయారు.

"నీ నాటకం ముగిసింది రంజిత్‌సింగ్. నిన్ను పట్టుకున్నందుకు అయిదువేల రూపాయిల బహుమతి గెల్చుకున్న ఘనత నాదే!" అంటూ రంజిత్‌సింగ్ చేతులకు తళతళ మెరిసిపోతున్న బేడీల్ని తగిలించాడు.

## ఎందువల్ల

బస్సులో బొంబాయి నగరాన్ని చూపిస్తూ గైడ్ ఇలా అన్నాడు.

"ఇప్పుడు మనం అత్యంత ఆధునికమైన వైన్ బ్రాందీలు తయారుచేసే ఫ్యాక్టరీని దాటి వెళ్తున్నాం!" అంటూ కుడిచేతివేపు చూడమని సంజ్ఞ చేశాడు.

"ఎందువల్ల?" అని ఓ మందు మిత్రుడు ఆందోళనగా అడగడంతో బస్సంతా నవ్వుల్తో గొల్లుమంది. — బద్దిగం

సేట్‌జీ వణికే చేతుల్తో నోట్ల కట్టల్ని బల్ల మీద పడేసి తనిచ్చిన ప్యాకెట్లను వెనక్కు తీసుకోబోయాడు.

అంతలో మళ్ళీ ఇన్‌స్పెక్టర్ కంఠం ఖంగుమంది.

"ఆగండి సేట్‌జీ! మీరు కూడా మాతో బాటు స్టేషన్ వరకూ రావల్సి వుంటుంది. అక్కడ మీ స్టేట్‌మెంట్‌ని రికార్డు చేస్తాం. మీరు ఈ దొంగలకు అమ్మబోయిన నగల్ని కూడా ఫోటో తీసుకుని మళ్ళీ మిమ్మల్ని వెనక్కు పంపించేస్తాం. మీరు తిరిగి వచ్చేటప్పుడు సాయంగా ఇద్దరు సాయుధ భటుల్ని వెంట పంపుతాం! వీడి మీద బలమైన కేసు మోపేందుకు మీకు ఈ మాత్రం శ్రమ ఇవ్వక తప్పదు మరి!" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

ఇంపాలా కదిలింది. దాని వెనుకే పోలీస్ జీప్ కదిలింది. ఇంపాలా కారు, దాని వెనుక పోలీస్ జీప్ రెండూ ట్రాఫిక్ అట్టే లేని రోడ్ల గుండా పరుగెత్తినయ్. చూస్తుండగానే సిటీ లిమిట్స్‌ని దాటినయ్.

సేట్ ఉలిక్కిపడ్డాడు. "ఇదేమిటి? పోలీస్ స్టేషన్ ఎక్కడ?" అనడిగాడు సేట్ చమటలు కక్కుతూ.

ఇంపాలా స్లో అయింది. వెనుక సీట్లోంచి ఇన్‌స్పెక్టర్ లేచాడు. సేట్ మెడ మీద ఒక్క దెబ్బ కొట్టాడు.

"అమ్మా!" అంటూ సేట్ ప్రక్కకు ఒరిగాడు. అతడి చంకలోని ప్యాకెట్లను ఇన్‌స్పెక్టర్ లాక్కున్నాడు. ఇద్దరు భటులు ఇంపాలాలోంచి దిగి సేట్‌ని పోలీస్ జీప్‌లో కూర్చోబెట్టారు.

"వెల్‌డన్ డూప్లికేట్ ఇన్‌స్పెక్టర్!" రంజిత్‌సింగ్ గర్వంగా చిరునవ్వు నవ్వాడు.

నకిలీ ఇన్‌స్పెక్టర్ త్వరత్వరగా రంజిత్‌సింగ్ చేతులకున్న బేడీలు విప్పదీశాడు.

"అంతా మీ పథకం ప్రకారమే జరిగింది! పూర్తిగా విజయవంతం అయింది!" అన్నాడు నకిలీ ఇన్‌స్పెక్టర్.

వెనుక పోలీసు జీప్‌లోని నకిలీ పోలీసులు కూడా వచ్చి ఇంపాలాలో ముందు సీట్లో ఇరుక్కున్నారు.

రోడ్డు మీద ఎర్రని దుమ్ము రేపుతూ ఇంపాలా కారు ముందుకు దూసుకుపోయింది.